
ఆంధ్రజ్యోతి

ఉష్ణోగ్రతలు | గరిష్ఠం : 29.0 | కనిష్ఠం : 20.0

ANDHRAJYOTHY

5



నాగర్‌కర్నూల్

జిల్లా వార్తలు

శనివారం 18 జనవరి 2025



లక్ష్మీ నరసింహ స్వామివారి పల్లకీ సేవ నిర్వహిస్తున్న భక్తులు

సర్వేతో.. అలర్ట్



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిన సందర్భంగా ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన సర్వే ఫలితాలతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కొంత మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. పార్టీ కార్యకర్తలు ప్రజలకు దగ్గరవ్వాలని రేవంత్‌రెడ్డి చేసిన హెచ్చరిక మేరకు కొంత కదలిక కనపడుతోంది... వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా జరుగుతోన్న ఈ తంతులో ఆశావహులు అనేక మంది ఉన్నా ఇతర ప్రతిపక్షాలకు దీటుగా ఎదుర్కొనే శక్తిసామర్థ్యాలను కూడదీసుకునే పరిస్థితి తగినంతగాలేదనే చెప్పవచ్చు. కాంగ్రెస్ పార్టీలోని గ్రూపు రాజకీయాలు కూడా కొంతవరకు నష్టం కలిగిస్తాయా అనే సందేహం ఎదురవుతోంది. దీంతో సీఎం చేసిన హెచ్చరికలు కొంత వెనుకబాటు ఉన్న ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఎంతవరకు ప్రతిఫలిస్తాయో చూడాలి...

- సీఎం సర్వేతో ఉమ్మడి జిల్లా మెజారిటీ ఎమ్మెల్యేల్లో కదలిక
- నియోజకవర్గాల్లో కార్యక్రమాలు, కార్యకర్తలకు సమయం ఇస్తున్న పరిస్థితి
- కొంతమంది ఎమ్మెల్యేలు బిజీబిజీ, స్థానిక సంస్థల ఎన్నికలపై కేడర్‌లో హైరానా
- వర్గపోరు, ఇతర నేతల పెత్తనంపై కొన్ని నియోజకవర్గాల్లో ఆందోళన
- పార్టీ బలోపేతం, గ్రామాలు, వార్డుల్లో పోటీపై దృష్టి పెట్టాల్సిన అవసరం



మహబూబ్‌నగర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : స్థానిక సంస్థల ఎన్నిక లకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో పంచాయతీ రాజ్ చట్టంలో కూడా మార్పులకు శ్రీకా రం చుట్టింది. ఆయా జిల్లాల పంచాయతీ అధికా రులు ఎన్నికల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను చకచకా పూర్తిచేస్తూ గుర్తులను కూడా సిద్ధం చేస్తున్నారు. ఇక పార్టీలు కూడా ఎన్నికల్లో తమ సత్తా చాటేందుకు రెడీ అవుతున్నాయి. ఈ సారి స్థానిక సంస్థల్లో తమ బలం నిరూపించుకునేందుకు బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రాధాన్యంగా తీసుకొని ముందుకు వెళుతుండగా గ్రామాల్లో మెజారిటీగా ఉన్న బీఆర్ఎస్ మాజీ సర్పంచులు మళ్లీ పోటీకి ఉవ్విళ్లూరుతున్నారు. గతంలో పోటీగా వస్తారనుకున్న నాయకులు కాంగ్రెస్‌లోకి జంప్ చేయడంతో బీఆర్ఎస్ మాజీలకు ఇబ్బందులు దాదాపు తొలగిపోయాయి. అయితే కాంగ్రెస్ పరిస్థితి మాత్రం ఇందుకు భిన్నంగా ఉన్నది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో మెజారిటీ ఎమ్మెల్యేలు అధికార పార్టీకే చెందిన వారు కావడంతో సీఎం రేవంత్‌రెడ్డి వారి పనితీరుపై ఒక సర్వే నిర్వహించిన విషయం తెలిసిందే. ఇందులో ఉమ్మడి పాలమూరు జిల్లాలో కొంతమంది ఎమ్మెల్యేలు పార్టీ కార్యక్రమాలు నిర్వహించకపోవడం, కార్యకర్తలకు అందుబాటులో ఉండకపోవడం, ఫోన్లకు సమాధానం ఇవ్వకపోవడం, వారి సమస్యల పరిష్కారంలో శ్రద్ధ చూపకపోవడం వంటి ప్రతిబంధకాలు ఉన్నట్లు సర్వే ద్వారా గుర్తించారు. నూతన సంవత్సరం సందర్భంగా తనను కలవడానికి వచ్చిన ఎమ్మెల్యేలకు పార్టీ కార్యకర్తలకు, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ నేపథ్యంలో మెజారిటీ ఎమ్మెల్యేల్లో సర్వే రిపోర్టుతో కొంత కదలిక రాగా ఇంకా కొందరు ఎమ్మెల్యేలు నియోజకవర్గాలకు దూరంగానే (మిగతా 6లో..)

రమణీయం.. రథోత్సవం



సింగోటం జాతరలో కోనేరు స్నానం చేస్తున్న భక్తులు

- కనుల పండువగా సింగోటం లక్ష్మీ నృసింహ స్వామి బ్రహ్మోత్సవాలు
- వేలాదిగా తరలివచ్చిన భక్త జనసందోహం
- రథోత్సవం ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ సంతోష్
- రథోత్సవంలో పాల్గొన్న కొల్లాపూర్ సంస్థానాధీశుడు సురభి ఆదిత్య లక్ష్మారావు, నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ

కొల్లాపూర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని సింగోటం గ్రామంలో లక్ష్మీ నృసింహస్వామి రథోత్సవం రమణీయంగా సాగింది. లక్ష్మీ నృసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన రథోత్సవం శుక్రవారం సాయంత్రం అంగరంగ వైభవంగా సాగింది. ఆలయ ప్రధాన అర్చకుడు సంపత్ శర్మ స్వామివారికి పూజలు నిర్వహించారు. రథోత్సవాన్ని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, కొల్లాపూర్ సంస్థానాధీశుడు సురభి ఆదిత్య లక్ష్మారావు, జిల్లా ఎస్పీ రఘునాథ్ వైభవ్ గైక్వాడ్‌లు ప్రారంభించారు. రథోత్సవం సందర్భంగా జాతర ప్రాంగణం భక్త జనసందోహంతో కిక్కిరిసిపోయింది. తేరును లాగేందుకు భక్తులు పోటీ పడ్డారు. అనంతరం మంత్రి జూపల్లి, కలెక్టర్ బదావత్ సంతోష్ పూజలు చేసి (మిగతా 6లో..)



స్వామి వారిని మొక్కుతున్న భక్తులు

పూనకంతో ఊగిపోతున్న భక్తురాలు



సింగోటం లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

నేరాల కట్టడికి సమగ్ర చర్యలు

- రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలను నివారించాలి
- సమీక్ష సమావేశంలో డీజీపీ జితేందర్

7

జనరల్ ఆస్పత్రికి నిధులు కేటాయించాలి

- వైద్య శాఖ మంత్రిని కోరిన ఎమ్మెల్యే యెన్నం
- హైదరాబాద్‌లో మంత్రితో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్యేల సమావేశం

7

ఉమామహేశ్వర క్షేత్రంలో భక్తుల సందడి

- అశ్వవాహనంపై ఊరేగిన పార్వతీపరమేశ్వరులు

ఉమామహేశ్వరుడి బ్రహ్మోత్సవాల్లో భక్తుల సందడి కనిపిస్తోంది. శుక్రవారం హైదరాబాద్, నల్గొండ, ఉమ్మడి మహబూబ్‌నగర్, దేవరకొండ తదితర ప్రాంతాల నుంచి శ్రీశైలం వెళ్లే భక్తులు ఉమామహేశ్వరుడ్ని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం స్వామివారిని అశ్వవాహనసేవ ఆలయం నుంచి పాపనాశిని గుండం వరకు తీసుకెళ్లి అక్కడ స్వామివారికి గంగాజలంతో అభిషేకం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.




ఉమామహేశ్వరాలయంలో దర్శనానికి బారులు తీరిన భక్తులు

6

అందాల నల్లమలలో ఆనంద విహారం

- పర్యాటకాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు
- నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం
- ఇప్పటికే ప్రారంభమైన జంగిల్ సఫారీ
- టూరిజం అభివృద్ధితో యువతకు ఉపాధి అవకాశాలు

7



అక్కమహాదేవి గుహలు






నల్లమలలో భూగర్భ జలం పైపైకి..

- అమ్రాబాద్ మండలం సార్లపల్లిలో ఘటన

సార్లపల్లిలో బోరుబావి నుంచి ఉబికి వస్తున్న నీరు.

6



శ్రీశైలం జలాశయంలో మిగిలింది 95 టీఎంసీలే

- నాలుగు రోజులుగా కుడి ఎడమగట్టు కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేత

శ్రీశైలం బ్యాక్ వాటర్

6

అర్హుల గుర్తింపు పకడ్బందీగా జరగాలి

- మండల అధికారులతో సమీక్ష
- మూలమల్లలో ఆకస్మికంగా పర్యటించిన కలెక్టర్



మూలమల్ల గ్రామంలో సర్వే వివరాలను పరిశీలిస్తున్న వనపర్తి జిల్లా కలెక్టర్

ఆత్మకూరు, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాల అమలుకు అర్హులైన వారిని పకడ్బందీగా గుర్తించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మండలంలో పర్యటించి తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మండల పరిధిలోని మూలమల్ల గ్రామంలో చేపడుతున్న సర్వే వివరాలను తెలుసుకునేందుకు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్‌లు సమయానికి విధులకు హాజరు కాకపోవడంతో వారి పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి మండలంలో ఉన్న జాబ్ కార్డుల ఆధారంగా కుటుంబాల ఆర్థిక స్థితిగతులను అలాగే వారి పేరుపై భూమి ఉన్నదా లేదా అనే వివరాలు పకడ్బందీగా పరిశీలించాలని సూచించారు.

ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్న భూములను గుర్తించాలని ఇందుకు గాను రెవెన్యూ అధికారులు తహసీల్దార్ ఆర్ఐ, వ్యవసాయ అధికారులు గ్రామాల్లో పర్యవేక్షించి వ్యవసాయేతర భూములు ఆక్వార్డ్ భూములను గుర్తించాలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుల జాబితాను తీసుకుని అర్హుల గుర్తింపు వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. సంబంధిత అధికారులు ప్రతి రోజు గ్రామాల్లో పర్యటించి 21వ తేదీ వరకు పూర్తి చేసి 24వ తేదీన గ్రామ సభలు నిర్వహించి అర్హుల జాబితాను వెల్లడించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారి బీరం సుబ్బారెడ్డి, తహసీల్దార్ చాంద్‌పాషా, ఎంపీడీవో శ్రీరామ్ రెడ్డి, కమిషనర్ శశిధర్, వ్యవసాయ అధికారి వినయ్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, ఆర్ఐ ఆసిఫ్‌తో పాల్గొన్నారు.

రైతులందరికీ సాగునీరందాలి

- ఎమ్మెల్యే విజయుడు



ఆర్‌డీఎస్ డీ-18 వద్ద నీటిపారుదలను పరిశీలిస్తున్న అలంపూరు ఎమ్మెల్యే విజయుడు

అయిజటౌన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : ఆర్‌డీఎస్ పరిధిలో యాసంగి పంటలు వేసుకున్న అలంపూర్ రైతులందరికీ సాగునీరు అందాలని ఎమ్మెల్యే విజయుడు అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయిజ మండల పరిధిలోని నౌరోజీ క్యాంపు వద్ద ఉన్న డి-18 ఆర్‌డీఎస్ కాలువను ఆయన పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ అధికారులు 14వ, తేదీన పెట్టిన 2.5 టీఎంసీల ఇండెంట్ వల్ల ఆర్‌డీఎస్ కాలువలో నీటిమట్టం పెరిగిందని ఆయన అన్నారు. వీటితో పాటు మనవాటాగా ఇప్పటికే పారుతున్న ఒక టీఎంసీ నీరు కూడా రైతులకు అందుతోందని ఆయన గుర్తు చేశారు. ఇరిగేషన్ అధికారులు అందరు కూడా సమన్వయంతో పనిచేసి ప్రతీ ఎకరాకు సాగునీరు అందేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మనకు వస్తున్న నీటిని కర్ణాటక పరిధిలో అక్రమంగా వాడుకుంటే కట్టడి చేసి మనవాటా నీరు మనకు దక్కేలా ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరో రెండు రోజుల్లో తుమ్మిళ్ల లిఫ్ట్ ద్వారా డి-23 నుంచి రైతులకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులు కూడా సాగునీటిని పొదుపుగా వాడుకుని దిగువ రైతులకు నీరు అందేందుకు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ఆర్‌డీఎస్ డీఈతో పాటు, ఏఈ రాందాసు, నాయకులు బాలకృష్ణారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, భార్గవ్ యాదవ్, వెంకటేష్, పరుశరాము, బషీర్‌పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...

ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు.

మహబూబ్‌నగర్ : 9985411175, 9985403259

నాగర్‌కర్నూల్ : 9985410905

వనపర్తి : 9985403242

గద్వాల : 9985403238

నారాయణపేట : 9985411463

మరిన్ని వివరాలకు సంప్రదించండి

9985411365

సర్వేతో అలర్ట్

(మొదటిపేజీ తరువాయి)

ఉంటున్నారు. అలా నియోజకవర్గాలకు దూరంగా ఉండటం, కార్యకర్తలకు సమయం ఇవ్వని ఎమ్మెల్యేల వల్ల స్థానిక సంస్థల్లో కొంత ఇబ్బంది ఎదురవుతుందని కార్యకర్తలు హైరానా పడుతున్నారు.

పార్టీ కార్యక్రమాలపై దృష్టి ఏది?

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ కార్యక్రమాల నిర్వహణ తగ్గిపోయిందనే వాదనలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ కావడంతో కచ్చితంగా టిక్కెట్ ఆశించే వారి సంఖ్య కూడా అధికంగానే ఉంటుంది. ఈ నేపథ్యంలో పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేసి ఎవరైతే కష్టపడి పార్టీ బలోపేతం కోసం పనిచేస్తున్నారో వారికి ప్రాధాన్యం ఇవ్వాలి. కానీ, ఇప్పటివరకు చాలా నియోజకవర్గాల్లో గత ప్రభుత్వంలాగానే ఎమ్మెల్యే సెంట్రిక్‌గా రాజకీయాలు నడుస్తున్న పరిస్థితి. పీసీసీకి కొత్త బాస్ వచ్చినప్పటికీ జిల్లాల్లో కార్యవర్గ విస్తరణ జరగలేదు. జిల్లా అధ్యక్షుల ఎంపిక, మండలాధ్యక్షులు, కార్యవర్గం ఎన్నికపై ఎవరూ దృష్టి సారించడం లేదనే వాదనలు ఉన్నాయి. దీనివల్ల పార్టీ కేడర్ విస్తృతం చేయడం సాధ్యం కాదని, స్థానిక సంస్థల ఎన్నికల్లోకి కూడా బలంగా ముందుకు వెళ్లలేమనే భావన వ్యక్తమవుతోంది.

ఎమ్మెల్యేల చుట్టూ ఉన్న ద్వితీయ శ్రేణి నాయకులు కూడా కొంతమందికే ప్రాధాన్యమిస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. వారి తీరు వల్ల కొందరు తమ అభిప్రాయాలను ఎమ్మెల్యేలకు నేరుగా చెప్పుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు. నియోజకవర్గం, మండలాల వారీగా పార్టీ సమావేశాలు నిర్వహిం

వర్గపోరు, ఇతర నేతల పెత్తనంతో ఇక్కట్లు..

సీఎం రేవంత్‌రెడ్డి సూచనల తర్వాత కొంతమంది ఎమ్మెల్యేలు నిత్యం నియోజకవర్గంలో ఉండేందుకు ప్రణాళికలు చేసుకుంటున్నారు. ఏదోఒక కార్యక్రమం తీసుకొని ప్రజలు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారు. ఫోను ఎత్తకపోయినా తర్వాత తిరిగి కాల్ చేసి సమాధానం ఇస్తున్నారు. చాలా నియోజకవర్గాల్లో వర్గపోరు, పక్క నియోజకవర్గం నేతల పెత్తనంపై కార్యకర్తలు పెదవి విరుస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పటికే ఏడాది ఆలస్యమవుతున్నాయి. 2024 ఫిబ్రవరిలోనే కొత్త పాలకవర్గాలు కొలువుదీరాల్సిన అవసరం ఉండగా 2025 ఫిబ్రవరికి కూడా పూర్తవుతాయా? లేదా అనే సందేహం నెలకొన్నది. ఇప్పటి నుంచి ఎన్నికల ప్రణాళిక, పార్టీ కార్యక్రమాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

చడం ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటివి జరగడం లేదు. వనపర్తి పర్యటనలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా ప్రభుత్వ పనితీరును ప్రజలకు కార్యకర్తలు వివరించాలని ఆదేశించారు. అయినా ఒక విధాన రూపకల్పన అనేది ఏ నియోజకవర్గంలో కూడా జరగడం లేదని తెలుస్తోంది. సీఎం సర్వే రిపోర్టుతో కొంత కదలిక వచ్చి పార్టీ కార్యక్రమాలను విస్తరిస్తారని కేడర్ భావిస్తోంది.

ఇతర పార్టీల నుంచి చేరిన నాయకులు, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికే పార్టీలో ఉన్న నాయకులకు పొసగడం లేదు. గద్వాల నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. అప్పటికే పోటీ చేసి ఓటమి చెంది ఉన్న మాజీ జడ్పీ చైర్‌పర్సన్ సరిత కూడా అదే పార్టీలో కొనసాగుతున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరి వర్గానికి ప్రాధాన్యమిస్తారనే విషయం కార్యకర్తల్లో చర్చకు దారితీస్తోంది. ఇక్కడ పక్క నియోజకవర్గం నేత పెత్తనం ఎక్కువైందనే వాదన ఉన్నది. దానివల్ల కేడర్‌లో అసంతృప్తి ఉన్నది. వనపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా తూడి మేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా డాక్టర్ చిన్నారెడ్డి ఉన్నారు. ఇక్కడ ఈ రెండు వర్గాల మధ్య ఉప్పునిప్పులా పరిస్థితి ఉన్నది. ఒక శిబిరం కాదన్న నాయకులు. మరో శిబిరంలోకి జంప్ అవుతున్నారు. పాత, కొత్త నేతల కలయికతో గ్రామాల్లో లెక్కకు మించిన అభ్యర్థులు పోటీపడే పరిస్థితి ఉంది. వీరిని ముందు నుంచే సముదాయించి, సర్దుబాటు చేయాల్సిన అవసరం ఉంది.

నష్ట పరిహారం ఇవ్వాలంటే చేతులు తడపాల్సిందే..

బాధిత రైతుల ఆరోపణ



కార్యాలయానికి సదరు అధికారి రాకపోవడంతో ఖాళీగా ఉన్న కుర్చీ



కలెక్టరేట్ వద్ద బాధిత రైతులు

నారాయణపేట టౌన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): సంగంబండ కాలువ పనుల్లో తమకున్న ఎకరం 36 గుంటల భూమి భూసేకరణలో పోయింది. దీనికిగాను ప్రభుత్వం నుంచి నష్టపరిహారం రూ.28 లక్షలు మంజూరు అయ్యాయి. పరిహారం డబ్బులు రైతులకు చెల్లించేందుకు భూసేకరణ కార్యాలయంలోని అధికారి రూ.ఎనిమిది లక్షలు ఇస్తేగానీ మీకు చెక్కు ఇవ్వమని తెగేసి చెప్పాడని రైతులు చిన్నకిష్టప్ప, వీరన్నగౌడ్‌లు వాపోయారు. నారాయణపేట జిల్లా నర్వ మండలంలోని లంకాల గ్రామానికి చెందిన వెంకటేశ్వర్‌రెడ్డి, చిన్నకిష్టప్ప, వీరన్నగౌడ్‌లకు చెందిన సర్వే నెం.302,304,305,376,377లో ఎకరం 36 గుంటల భూమి ఉంది. ఈ భూమి సంగంబండ కాలువ భూసేకరణలో పోయింది. ఈ డబ్బులు ఇవ్వడానికి భూసేకరణ కార్యాలయంలోని అధికారి రైతులతో భారీ ఎత్తున డబ్బులు డిమాండ్ చేసినట్లు రైతులు పేర్కొన్నారు. తాము అంత డబ్బు ఇచ్చుకోలేమని రైతులు చెప్పడంతో చెక్కు ఇచ్చేందుకు సదరు అధికారి ఐదారేళ్లుగా వేధింపులకు గురిచేస్తున్నారు. పలుమార్లు ప్రజావాణిలో సైతం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా భూసేకరణ కార్యాలయంలోని అధికారి ఎలాంటి సమాచారం లేకుండా శుక్రవారం కార్యాలయానికి రాకుండా డుమ్మా కొట్టారు. కార్యాలయ సిబ్బంది ఒకరేమో సెలవులో ఉన్నారని.. మరొకరేమో సెలవులో ఉన్నారని చెబుతున్నారు. సిబ్బంది ఫోన్ చేసినా అధికారి లిఫ్ట్ చేయడం లేదు. విషయం ఏవో దృష్టికి తీసుకరాగా తనకు సంబంధం లేదని.. తన పరిధి కాదని సమాధానం ఇచ్చారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి తమకు చెక్కు ఇప్పించి న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.



నారాయణపేట జిల్లాలో పరీక్ష నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఈవో గోవిందరాజులు, సీఎంవో రాజేందర్ కుమార్

నేడు నవోదయ ప్రవేశ పరీక్ష

● 6వ తరగతిలో చేరిక కోసం.. ● ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు

● 27 సెంటర్లలో హాజరుకానున్న 6,602 మంది హాజరు

బిజినేపల్లి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : ఈనెల 18న జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు వట్టెంలోని నవోదయ ప్రిన్సిపాల్ పి.భాస్కర్ కుమార్ తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో 6వ తరగతి ప్రవేశం కోసం ఈనెల 18న ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 27 పరీక్ష కేంద్రాల్లో 6602 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు ఆయన తెలిపారు. శనివారం ఉదయం 11 గంటల నుంచి ఒకటిన్నర వరకు నిర్వహించే పరీక్షకు విద్యార్థులు అరగంట ముందే సెంటర్‌కు చేరుకోవాలని సూచించారు. ఆలస్యంగా వస్తే పరీక్ష రాసేందుకు అనుమతి ఉండదని తెలిపారు. పరీక్ష నిర్వహణకు 27 మంది సెంటర్ సూపరింటెండెంట్లను, 27 మంది కేంద్ర పరిశీలకులను ఆయా జిల్లాల విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు నియమించినట్లు పేర్కొన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు 80 ప్రశ్నలతో కూడిన 100 మార్కుల ప్రశ్న పత్రం ఉంటుందన్నారు. ప్రతీ 24 మంది విద్యార్థులకు ఒక గది, ఒక ఇన్విజిలేటర్ పర్యవేక్షణ ఉంటుందన్నారు. 80 సీట్లలో ప్రవేశం కల్పించనున్నట్లు తెలిపారు.



కొల్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్షకు ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

నెలాఖరు వరకు వీవీఎస్ స్కీం పొడిగింపు

ఇన్‌కం ట్యాక్స్ ఆఫీసర్ మనోజ్ కుమార్

మహబూబ్‌నగర్ న్యూటౌన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి జిల్లాలోని ఆదాయపు పన్ను కట్టేవారు వివాద్ సే విశ్వాస్-2024 స్కీంను ఈ నెల 31 వరకు పొడిగించినట్లు జిల్లా ఆదాయ పన్ను శాఖ అధికారి మనోజ్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శాఖ కార్యాలయంలో సీఏలు, ఆడిటర్లతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడారు. వివాద్ సే విశ్వాస్ స్కీం కట్టేవారికి అనేక అనుకూల అంశాలు ఉన్నాయని తెలిపారు. ఆదాయపు పన్ను అసైన్‌మెంట్ చేశాక ఆదాయంపై వచ్చిన ట్యాక్స్ నచ్చకపోతే అప్పీల్ ఇన్‌కమ్ ట్యాక్స్ ట్రిబ్యునల్ వెళ్లాల్సి వచ్చేదన్నారు. దీంతో పాటు డ్యాకుమెంటరీ ఎవిడెన్స్ సమర్పించాల్సి ఉండేదన్నారు. ఈ స్కీం ద్వారా డిస్ప్యూట్ ట్యాక్స్ కడితే చాలని, అప్పీల్‌కు వెళ్లాల్సిన అవసరం లేదని వివరించారు. ఆదాయపు పన్ను కట్టేవారి అప్పీళ్లను తగ్గించాలనే ఉద్దేశంతో ఈ స్కీంను ప్రవేశపెట్టిందన్నారు. ఉమ్మడి జిల్లాలో 10,636 మంది తప్పుడు రీఫండ్ క్లైమ్‌లు చేశారన్నారు. ట్యాక్స్ కట్ అయితే రీఫండ్ వస్తుందనే భ్రమలో ఉన్నారని, తప్పుడు రీఫండ్ క్లైమ్‌లు చేస్తే ట్యాక్స్ పేయర్లకే రిస్క్ ఉంటుందన్నారు. పరిశీలనలో తేలితే జరిమానాతో పాటు, చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇన్‌కం ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ నర్మద జంగ, ఉమ్మడి జిల్లాకు చెందిని చార్టెడ్ అకౌంటెంట్లు, ఆడిటర్లు పాల్గొన్నారు.

నేత్రదానంతో ఇద్దరికి చూపునిచ్చిన మహిళ



పద్మమ్మ

కందనూలు, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్‌కు చెందిన పోతమంచి పద్మమ్మ శుక్రవారం ఉదయం 10:35 గం టలకు అనారోగ్యంతో చనిపోయారు. ఆమె భర్త చనిపోయిన వెంటనే కుమారులు, కూతుళ్లు, తమ మాతృమూర్తి మరో ఇద్దరికీ కంటి చూపు ఇచ్చి మరోసారి జీవించే అవకాశం ఉందని ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ మేరకు వారు జిల్లా నేత్రాధికారి కొట్ర బాలాజీకి, జిల్లా వైద్య అధికారి డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, డాక్టర్ వెంకటదాస్‌కు తెలిపారు. వారు వెంటనే మహబూబ్‌నగర్ నుంచి శివకుమార్ ఐ డొనేషన్ ఆఫీసర్‌ను పిలిపించి ఆమె రెండు కార్నియాలను కుటుంబ సభ్యుల సమక్షంలో సేకరించారు. ఈ మహోత్తమ కార్యక్రమంలో కృష్ణంరాజు, వారి కుమారులు శ్రీనివాస్, నరసింహ, రాజు, రాంప్రసాద్, కూతుళ్లు రేణుకాదేవి, గాయత్రి, డాక్టర్ వెంకటదాస్, జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్ పాల్గొన్నట్లు కొట్ర బాలాజీ, నేత్రాధికారి తెలిపారు.

ప్రేమను ఒప్పుకోలేదని యువతి ఆత్మహత్య

మహమ్మదాబాద్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : తన ప్రేమ విషయాన్ని తల్లిదండ్రులు అంగీకరించలేదని ఓ యువతి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ధర్మాపూర్ గ్రామానికి చెందిన కావలి యాదయ్య చిన్న కూతురు కావలి నవనీత (19) మహబూబ్‌నగర్ లో నర్సింగ్ చదువుతోంది. ఆమె ఓ యువకుడిని ప్రేమించింది. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు తెలుపగా దాన్ని వారు అంగీకరించలేదు. దీంతో శుక్రవారం ఉదయం ఎవరులేని సమయంలో ఇంట్లో ఉన్నదూలానికి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చే సుకొని విచారిస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మద్దూర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): మద్దూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియమానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నారాయణగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హిస్టరీ, పొలిటికల్ సైన్స్, బాటనీ, కంప్యూటర్ సైన్స్ తదితర పోస్టులకు అర్హులైన అభ్యర్థులు ఈ నెల 21లోగా స్థానిక కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలని ఆయన సూచించారు.

చెంచుల జీవనోపాధికి తేనె సేకరణ

- కోనేరు సంస్థ డైరెక్టర్ ఎంఏ సలీం



బాణాల గ్రామంలో తేనె సేకరణపై చెంచు యువకులకు అవగాహన కల్పిస్తున్న కోనేరు సంస్థ డైరెక్టర్ సలీం

బల్మూరు, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : కోనేరు సంస్థ ఆధ్వర్యంలో చౌటపల్లి, బాణాల గ్రామాల్లో శుక్రవారం చెంచుల జీవనోపాధిలో భాగంగా తేనె సేకరణదారులకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రస్తుత తేనె సేకరణ పాత పద్ధతిలో తీస్తున్నారని, దానికి స్వస్తి చెప్పి శాస్త్రీయ పద్ధతిలో తేనె తీయాలని కోనేరు సంస్థ డైరెక్టర్ ఎంఏ సలీం అన్నారు. పాత పద్ధతిలో పొగబెట్టడం ద్వారా తేనె టీగలు చనిపోతాయని, వలసపోయి అంతరించిపోయే ప్రమాదం ఉందన్నారు. తేనె కిట్టు పరికరాలను సంస్థ ద్వారా తేనె సేకరణదారులకు పంపిణీ చేశారు. గ్రామ మాజీ సర్పంచ్ విష్ణు, శివరామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి భువనే శ్వరి, సంస్థ కోఆర్డినేటర్లు ఎండి.ఇస్మాయిల్, నందిని, శివయ్య, తేనె సేకరణదారులు పాల్గొన్నారు.

శ్రీశైలం జలాశయంలో మిగిలింది 95 టీఎంసీలే

దోమలపెంట, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : శ్రీశైలం జలాశయంలో రోజు రోజుకు నీటి నిల్వలు తగ్గుముఖం పడుతున్నాయి. వారం రోజుల్లో 10 టీఎంసీల నీరు విద్యుత్ ఉత్పత్తికి కాల్వ ద్వారా తరలిస్తుండడంతో నీటి నిల్వలు అడుగంటుతున్నాయి. శుక్రవారం డ్యామ్ గేజింగ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, 856.40 అడుగులకు చేరగా, 215.807 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యానికిగాను 95.5900 టీఎంసీలకు నీటి మట్టం పడిపోయింది. కృష్ణా నదికి అనుసంధానంగా ఉన్న హెచ్‌ఎన్ఎస్ఎస్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 1702 క్యూసెక్కులు, మల్యాల కేసీసీకి 338 క్యూసెక్కులు, ఎంజీకేఎల్‌ఐ 2400 క్యూసెక్కులు, పీఆర్‌పీ 2500 క్యూసెక్కులు, ముచ్చుమర్రి 367 క్యూసెక్కుల నీటిని తాగు, సాగు నీటి కోసం తరలిస్తున్నారు. నాలుగు రోజులుగా కుడి, ఎడవ గట్టు విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్పాదన కొనసాగించడంలేదని గేజింగ్ అధికారులు తెలిపారు.

నల్లమలలో భూగర్భ జలం పైపైకి..

దోమలపెంట, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : నల్లమల అటవీ ప్రాంతం అమ్రాబాద్ మండలం సార్లపల్లిలో రెండు వారాల క్రితం తాగునీటి ఎద్దటి నివారణకు ఎమ్మెల్యే నిధుల ద్వారా చెంచు కాలనీలో బోరు వేయించగా అందులో నీరు ఉబికి పైపైకి వస్తున్నది. ఎత్తైన కొండలపైన ఉన్న ఈ గ్రామంలో ఎక్కడ బోరు వేసినా ఇలాగే నీరు ఉబికి వస్తోందని గ్రామస్థులు చెబుతున్నారు. బోరు మోటారు బిగించకున్నా నిరంతరాయంగా నీరు పైకి వస్తుండడంతో గ్రామస్థులు వారి అవసరాలకు బోరుబావి దగ్గర నీటికి పట్టుకుంటున్నారు. ఇతర ప్రాంతాలలో వేసవికి ముందే తాగునీటికి ఎద్దటి ఏర్పడినా ఇక్కడ మాత్రం నీరు లభిస్తుండడంతో వేసవిలో అటవీ జంతువులకు, పశువులు మేకలు, గొర్రెలకు నీటి ఇబ్బంది ఉండదని గ్రామస్థులు అంటున్నారు.

20న జాతీయ అప్రెంటీస్ షిప్ మేళా

మన్ననూర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరు పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఆర్‌ఐటీఐ)లో ఈ నెల 20వ తేదీన అప్రెంటీస్ షిప్ మేళా (పిఎంఎన్ఎఎం)ను నిర్వహిస్తున్నామని ఐటీఐ ప్రిన్సిపాల్ లక్ష్మణ స్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రధాన మంత్రి జాతీయ అప్రెంటీస్ షిప్ మేళా (పీఎంఎన్ఎఎం)ను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉపాధి, శిక్షణ శాఖ ఉత్తర్వుల ననుసరించి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఐటీఐ కోర్సుల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు అప్రెంటీస్‌షిప్ ఇండియా.ఓఆర్‌జి వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని, ఈ రిజిస్ట్రేషన్ పత్రంతో పాటుగా ఐటీఐ విద్యార్హత పత్రాలు తీసుకొని మన్ననూరు ఆర్ఐటీఐకి హాజరుకావాలని కోరారు. ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి, ప్రముఖ పరిశ్రమల్లో ఏడాది అప్రెంటీస్‌షిప్ చేసేందుకు కంపెనీల ప్రతినిధులు ఎంపిక చేస్తారన్నారు.

రమణీయం.. రథోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

రథాన్ని లాగారు. వేలాది భక్త జనసందోహం మధ్య రథచక్రాలు కదిలాయి. లక్ష్మీ దేవమ్మ గుట్ట వద్ద ఉన్న శమీ వృక్షం చుట్టూ ప్రదక్షిణ చేసిన తరువాత రథాన్ని తిరిగి యథాస్థానం వరకు లాగారు. వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలి రావడంతో జాతర ప్రాంగణం కిక్కిరిసింది. భక్తులతో తినుబండారాలు, గాజులు, చెరుకు గడల దుకాణాలు కిటకిటలాడాయి. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలతో రైతాంగం సంతోషంగా, లాభసాటిగా సాగు చేయాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం ప్రపంచ స్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు ఉండాలని స్వామి వారి కృప కటాక్షం రాష్ట్రంపై చూపాలని, ప్రభుత్వానికి ప్రజలకు మంచి జరగాలని స్వామి వారిని కోరకుంటున్నట్లు మంత్రి చెప్పారు. నాగర్ కర్నూల్ కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని ప్రజలు సంతోషాలతో జీవించాలని, జిల్లాలోని ప్రజలందరూ సోదర భావంతో ఉండాలని, జిల్లా యంత్రాంగానికి ప్రజలకు మంచి చేకూరాలని సింగోటం లక్ష్మీ నరసింహ స్వామి వారిని కోరుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూల్ ఎస్పీ, కొల్లాపూర్ సంస్థాన రాజవంశీకులు, ఆలయ ధర్మకర్త బాలాదిత్య లక్ష్మణరావు, లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవ వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.



ఆలయంలో స్వామి వారికి హారతి ఇస్తున్న పూజారి



సింగోటం జాతరలో చెరుకులు కొంటున్న భక్తులు



సింగోటం జాతర ప్రాంగణంలో రథోత్సవం ముందు సెల్ఫీ దిగుతున్న భక్తులు



సింగోటం లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు

ఉమామహేశ్వర క్షేత్రంలో భక్తుల సందడి



ఉమామహేశ్వర స్వామి

అచ్చంపేట, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ఉమామహేశ్వర క్షేత్రంలో శుక్రవారం భక్తులు స్వామివారి దర్శనానికి బారులు తీరారు. ఉమామహేశ్వరంలో స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి హైదరాబాద్, నల్గొండ, ఉమ్మడి మహబూబ్‌నగర్, దేవరకొండ తదితర ప్రాంతాల నుంచి శ్రీశైలం వెళ్లే భక్తులు ఉమామహేశ్వరుడ్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కొంతమంది భక్తులు భోగమహేశ్వరం నుంచి మెట్ల మార్గం ద్వారా కొండపైకి చేరుకుని ఈశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ నెల 15వ తేదీ నుంచి ఉమామహేశ్వర క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తుండటంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలో భక్తులు బారులు తీరారు. శుక్రవారం ఉదయం స్వామివారిని అశ్వవాహనసేవలో ఊరేగింపుగా ఆలయం నుంచి పాపనాశిని గుండం వరకు తీసుకెళ్లి అక్కడ స్వామివారికి గంగాజలంతో అభిషేకాలు నిర్వహించి అనంతరం ఆలయం గర్భగుడి వరకు వేదమంత్రాలు, మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకొచ్చారు. 9 గంటలకు ప్రాతఃరౌపాసన, బలిహరణం, నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

అదే విధంగా సాయంత్రం 4 గంటలకు సాయమౌపాసన, సదస్యం, బలిహరణం, అశ్వవాహనసేవ, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో శ్రీనివాసరావు, ఆలయ కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి అన్ని రకాల చర్యలు తీసుకున్నారు.



భోగమహేశ్వరంలో ఆర్టీసీ బస్సు ఎక్కుతున్న భక్తులు



మాచినేనిపల్లి గ్రామ శివారులో దేవదాయ భూములను పరిశీలిస్తున్న కలెక్టర్

సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు భూముల పరిశీలన

- కలెక్టర్ బదావత్ సంతోష్

కొల్లాపూర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాలకు చెందిన మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని మహిళా సంఘాల సభ్యుల చేత సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు కొల్లాపూర్ మండలంలోని మాచినేనిపల్లి గ్రామ శివారులో కావలసిన భూమి ఉందని తెలిపారు. దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న సర్వే నెం. 112, 113, 115, 116, 119లను రెవెన్యూ, విద్యుత్ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబన కోసం సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంది.

ఈ నేపథ్యంలో కొల్లాపూర్ మండలంలోని మాచినేనిపల్లి గ్రామ శివారులో 40 ఎకరాల దేవదాయ భూమిని కలెక్టర్ పరిశీలించారు. ఏర్పాటుకు సంబంధించి విద్యుత్ అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ ప్రాజెక్టు కోసం దేవాదాయ ఆధీనంలోని భూములను గుర్తించేందుకు కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అందులో వినియోగం లేని ప్రభుత్వ భూములు, ప్రైవేటు భూములు, దేవాదాయ భూములు, ఫారెస్టు భూములు, సొంత భూములు సేకరించనున్నట్లు తెలిపారు. భూమి యజమానులు ముందుకు వచ్చినప్పుడు అవసరమైన అనుమతులను ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలు ఈ ప్రాజెక్టుకు కీలక భాగస్వామ్యంగా ఉండాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ప్రాజెక్టు నిర్వహణకు అవసరమైన నిధుల కోసం చిన్న సంఘాలు, గ్రామ సంఘాలు, మండల సమాఖ్యలు, జిల్లా సమాఖ్యల సాయంతో నిధుల సమీకరణ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అదనంగా ప్రాజెక్టు అమలుకు అవసరమైన సాంకేతిక శిక్షణ మహిళా సంఘాలకు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రాజెక్టు పూర్తయిన తరువాత ఉత్పత్తి అయ్యే సోలార్ విద్యుత్‌ను సమీపంలోని సింగోటం గ్రామంలో గల 220/33కేవీ సబ్ స్టేషన్‌కు అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ గ్రిడ్ అనుసంధానానికి అవసరమైన సాంకేతిక వివరాలు, బడ్జెట్, ఇతర అంశాలపై విద్యుత్ శాఖ అధికారులతో కలెక్టర్ చర్చించారు. గ్రామ సంఘాల ఆధ్వర్యంలో మొదటి విడతగా ప్రాజెక్టు ప్రారంభించే భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసేందుకు నిర్వహించినట్లు తెలిపారు. ప్రైవేటు భూములు ఉన్న యాజమాన్యాలు సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు రావాలని, వారు అవసరమైన భూమిని ప్రాజెక్టు కోసం అందిస్తే ప్రభుత్వ అనుమతులు వేగవంతంగా మంజూరు చేయబడతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. కొల్లాపూర్ ఆర్డీవో భన్సీలాల్, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.



ఇసుక బస్తా ఎత్తే పోటీలో విజేత పరశురామ్‌నాయక్, దొబ్బుడు గుండు ఎత్తే పోటీలో విజేత లాల్‌బాషా

అబ్బురపరిచిన బాహుబలులు

ఇటిక్యాల, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లా, ఇటిక్యాల మండలంలో వావిలాల శివాంజనేయస్వామి జాతర సందర్భంగా నిర్వహిస్తున్న వివిధ పోటీలు ఉత్కంఠ భరితంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం నిర్వహించిన బరువులు ఎత్తే పోటీల్లో పలువురు యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో 160 కిలోల ఇసుక సంచిని ఎత్తి దేవదుర్గ పరశురామ్ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకొని, ఐదు వేల రూపాయల నగదు బహుమతిని పొందారు. ఇరిగేర శంకరప్ప రెండవ స్థానంలో నిలిచి నాలుగు వేల రూపాయలు గెలుచుకున్నారు. గుబ్బలగుండు ఎత్తే పోటీల్లో సోమలగూడూరు శివ మొదటి బహుమతిగా ఐదు వేలు, అదే గ్రామానికి చెందిన గజ్జలన్న రెండవ బహుమతిగా నాలుగు వేల రూపాయలు గెలుచుకున్నారు. 120 కిలోల సందరాయి ఎత్తే పోటీల్లో మూలమద్ది నిజాం మొదటి స్థానంలో నిలిచి ఆరు వేల రూపాయలు సొంతం చేసుకున్నారు. రెండవ స్థానాన్ని బల్గెర హన్మంతు, మూడవ స్థానాన్ని మేడికొండ రాజు దక్కించుకొని నాలుగు వేలు, మూడు వేల రూపాయల చొప్పున గెలుచుకున్నారు. వెంకటాపురం గ్రామానికి చెందిన లాల్‌బాషా 120 కిలోల దొబ్బుడు గుండు ఎత్తి మొదటి బహుమతిని సొంతం చేసుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు విజేతలకు బహుమతులు అందించారు.

హోరాహోరీగా బండలాగుడు పోటీలు



పోటీలో బండను లాగుతున్న ఎద్దులు

ఎద్దుల బండలాగుడు పోటీలు హోరాహోరీగా కొనసాగాయి. న్యూ కేటగిరీ విభాగంలో 10 జతలు ఎద్దులు తలపడ్డాయి. వడ్డెమాన్ సుధాకర్‌రెడ్డి, రేమట చిన్న గిడ్డయ్యలకు చెందిన ఎద్దులు ప్రథమ స్థానంలో నిలిచి, రూ. 50 వేల బహుమతిని సొంతం చేసుకున్నాయి. మంగంపేట జయమ్మ, వీరాంజనేయులుకు చెందిన ఎద్దులు రెండవ స్థానంలో నిలిచి, రూ. 40 వేలు, శనిగపల్లి చక్రవర్తిగౌడ్‌కు చెందిన ఎద్దులు మూడవ స్థానాన్ని దక్కించుకొని రూ.30 వేలు, పచ్చర్ల సతీష్‌కుమార్‌రెడ్డి ఎద్దులు నాల్గవ స్థానంలో నిలిచి రూ.20 వేలు గెలుపొందాయి. సీనియర్ విభాగంలో 11 జతల ఎద్దులు పాల్గొన్నాయి. ఏపీలోని పీఆర్‌పల్లికి నాగయ్యకు చెందిన ఎద్దులు ప్రథమ స్థానం సాధించి రూ.60 వేలు గెలుపొందాయి. యాదిరెడ్డిపల్లికి చెందిన డాక్టర్ అభిషేక్‌రెడ్డి ఎద్దులు ద్వితీయ స్థానంలో నిలిచి రూ. 50 వేలు, గార్లదిన్నెకు చెందిన రామాంజనేయులు ఎద్దులు మూడవ స్థానం దక్కించుకొని రూ.40 వేలు, తోట తిరుపాల్‌రెడ్డి ఎద్దులు నాలుగవ స్థానం దక్కించుకొని రూ.30 వేలు గెలుపొందాయి. విజేతలైన ఎద్దుల యజమానులకు ఆలయ కమిటీ సభ్యులు నగదుతో పాటు జ్ఞాపికలను అందించి సత్కరించారు.

మల్దకల్ తిమ్మప్ప హుండీ లెక్కింపు

» ఆలయానికి రూ.25.62 లక్షల ఆదాయం



హుండీ నగదును లెక్కిస్తున్న భక్తులు

గద్వాల (మల్దకల్), జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లా, మల్దకల్ మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం హుండీని లెక్కించారు. ఎండోమెంటు ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ, ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో హుండీల సీళ్లను తొలగించి, భక్తుల సమక్షంలో నగదును లెక్కించారు. మొత్తం రూ.25,62,300 ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు. గత ఏడాది జాతర సందర్భంగా రూ.24,07,139 ఆదాయం రాగా, ఈ ఏడాది రూ. 1,55,161 అదనంగా వచ్చినట్లు చెప్పారు. అదేవిధంగా చింతలముని దేవాలయం హుండీని లెక్కించగా రూ.1,32,406 ఆదాయం వచ్చింది. గత ఏడాది కంటే రూ.23,556 అదనంగా వచ్చింది. నెల రోజుల పాటు జాతరను విజయవంతంగా నిర్వహించినందుకు సిబ్బంది, నిర్వాహకులను చైర్మన్ ప్రహ్లాదరావు అభినందించారు. వారికి శేషవస్త్రం, స్వామివారి ప్రసాదం, క్యాలండర్‌లను అందించారు.

మహబూబ్‌నగర్ జనరల్ ఆసుపత్రికి

నిధులు కేటాయించాలి

» ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్/జడ్చర్ల, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ జనరల్ ఆసుపత్రికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి రాష్ట్ర వైద్య శాఖ ఆరోగ్యశాఖ దామోదర రాజనర్సింహ్మను కోరారు. హైదరా బాద్‌లో శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి, మక్తల్‌ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, షాద్‌నగర్ ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్, గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జనరల్ ఆసుపత్రి సమస్యలను ఎమ్మెల్యే యెన్నం వివరించారు. ఇటీవలే తాము ఆసుపత్రిలో శ్రమదానం చేశామని తెలిపారు. అక్కడ నిధుల సమస్య ఉందని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. అత్యవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ జడ్చర్లలోని వంద పడకల ఆసుపత్రిలో సదుపాయాలను పెంచాలని కోరారు. బాదేపల్లి పాత ఆసుపత్రిని ట్రామా కేర్ సెంటర్‌గా మార్చాలన్నారు. బాలానగర్ 30 పడకల ఆసుపత్రిలో సిబ్బందిని నియమించాలని కోరారు.



అందాల నల్లమలలో.. ఆనంద విహారం

ఆకులో ఆకునై.. పువ్వులో పువ్వునై/కొమ్మలో కొమ్మనై.. నునులేత రెమ్మనై ..
ఈ అడవి దాగిపోనా.. /ఎటులైనా ఇచటనే ఆగిపోనా...

అని పాడుకుంటూ నల్లమల అడవిలో ఆనందంగా పర్యటించేందుకు మరో అవకాశం అందుబాటులోకి వచ్చింది. నల్లమల ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు తెలంగాణ టూరిజం శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ఇటీవల అక్కమహాదేవి గుహల సఫారీని ప్రారంభించింది. పర్యటనకు ఎలా వెళ్లాలి.. ఎక్కడ బస చేయాలి.. ఏయే ప్రాంతాలను సందర్శించొచ్చు.. తదితర వివరాలపై ప్రత్యేక కథనం..

దోమలపెంట, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లాలోని నల్లమల అడవిలో, కృష్ణానది తీరాన ఉన్న సుందర ప్రదేశాలను సందర్శించే అవకాశం అందుబాటులోకి వచ్చింది. అందుకోసం ఈకో టూరిజం పేరుతో అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సదుపాయం కల్పించింది. మన్ననూర్ రేంజ్ పరిధిలో పర్హాబాద్ జంగిల్ సఫారీ ఇప్పటికే కొనసాగుతోంది. అదే తరహాలో దోమలపెంట రేంజ్ పరిధిలోని అక్కమహాదేవి గుహలతో పాటు, ఆక్టోపస్ వ్యూ పాయింట్, వజ్రాల మడుగు, వాచ్‌టవర్ ప్రాంతాల సందర్శనకు ఈ నెల 13న మరో సఫారీ ట్రెక్కింగ్ ప్రారంభమైంది. వివరాలిలా ఉన్నాయి.

బుకింగ్ చేసుకోవడం ఇలా..

ఆసక్తి గల పర్యాటకులు అమ్రాబాద్ టైగర్ రిజర్వు పోర్టల్‌నుంచి సఫారీని బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. అక్కమహాదేవి గుహల ఆప్షన్‌ను ఎంచుకొని, పర్యటనకు అనుకూలమైన రోజులను ఎంపిక చేసుకోవాలి. ఇలా బుక్ చేసుకున్న వారు ఎంచుకున్న తేదీల్లో మొదటి రోజు మధ్యాహ్నం రెండు గంటల వరకు దోమలపెంటలోని అటవీశాఖ కార్యాలయానికి చేరుకోవాలి. అక్కడ వన విహంగ గెస్ట్‌హౌస్‌లో వారు ఎంచుకున్న గదులను కేటాయిస్తారు. అనంతరం సఫారీ వాహనంలో కృష్ణానది తీరాన ఉన్న ఆక్టోపస్, వజ్రాల మడుగు, వాచ్‌టవర్ ప్రాంతాలను చూపిస్తారు. అక్కడి నుంచి వంపులు తిరుగుతూ ప్రవహిస్తున్న కృష్ణానది అందాలను తిలకించవచ్చు. అనంతరం విశ్రాంతి కోసం గెస్ట్‌హౌస్‌కు తీసుకొస్తారు. అక్కడ పర్యాటకులు తమకు ఇష్టమైన ఆహారాన్ని ఆర్డర్ చేస్తే ఈడీసీ కమిటీ వారు సిద్ధం చేస్తారు. అందుకు అదనంగా డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. రెండవ రోజు ఉదయం 6.30 గంటలకు సఫరీ ప్రారంభం అవుతుంది. ఎనిమిది గంటల సమయానికి కొండ అంచు (అక్కమహాదేవి గేట్) వద్దకు చేరుకుంటారు. అక్కడి నుంచి 560 మీటర్లు కాలినడకన కొండ దిగి గుహలను సందర్శిస్తారు. ఆ తర్వాత మళ్లీ కొండపైకి ఎక్కి, వాహనాల్లో మధ్యాహ్నం 12 గంటల సమయానికి వనవిహంగ గెస్ట్‌హౌస్‌కు చేరడంతో సఫారీ ముగుస్తుంది. అయితే గుట్ట దిగలేని వారు ఇన్‌క్లాండ్ టన్నెల్ వద్దకు చేరుకుంటే అక్కడి నుంచి తెలంగాణ టూరిజం బోటులో అక్కమహాదేవి గుహలకు వెళ్లొచ్చు. అందుకు టికెట్ ధర పెద్దలకు రూ. 650, పిల్లలకు రూ. 530 చెల్లించాల్సి ఉంటుంది. నదిలో రానుపోను రెండు గంటల బోటు ప్రయాణం మరో గంట దర్శన సమయం ఉంటుంది. పర్యటన సందర్భంగా అడవిలోని చెట్లు, జంతువులు, పురాతన ఆలయాల విశిష్టతలను తెలిపేందుకు గైడ్ తోడుగా ఉంటారు.

ప్యాకేజీ ధరలు ఇలా..

వన విహంగ గెస్ట్‌హస్‌లో నాలుగు కాటేజీలు ఉన్నాయి. ఒక్క కాటేజీలో ఇద్దరికి అవకాశం ఉంటుంది. వసతులను బట్టి ధరలు ఉన్నాయి. మొదటి అంతస్తులోని కాటేజీకి రూ. 8,000, మరో కాటేజీకి రూ. 7,500. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న కాటేజీకి రూ. 7,500, మరో కాటేజీకి రూ. 6,500 చెల్లించాల్సి ఉంటుంది. ఎనిమిది సంవత్సరాల వయసు పైబడిన పిల్లలకు రూ. 1,700 చొప్పున అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.

టూరిజం హబ్‌గా మార్చేందుకు కృషి

నల్లమల అటవీ ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా మార్చేందుకు రాబోయే నాలుగు సంవత్సరాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండ సురేఖల సహకారంతో రూ. 100 కోట్ల నిధులు విడుదల చేయించేందుకు కృషి చేస్తాం. పర్యాటకాభివృద్ధితో స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం. అందుకు ప్రభుత్వం ఇటీవల రూ. 25 కోట్లు విడుదల చేసింది. ఈ నిధులతో నల్లమలలోని కదళీవనం, దత్తాత్రేయ పాదాలు, అంతర్‌గంగ, మద్దిమడుగు, వజ్రాలమడుగు తదితర 18 ప్రాంత్రాలను అభివృద్ధి చేస్తాం. పర్యాటకులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తాం.

– డాక్టర్ వంశీకృష్ణ, ఎమ్మెల్యే, అచ్చంపేట

నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం

నాగర్‌కర్నూల్ జిల్లాలోని నల్లమలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు తెలంగాణ టూరిజం శాఖ, ఎకో-టూరిజం పేరుతో అటవీ శాఖ సంయుక్తంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నాయి. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత 2015లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో టూరిజం అభివృద్ధికి ప్రధానమంత్రి స్వదేశీ దర్శన్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ. 93 కోట్లు మంజూరు చేసింది. అందులో నల్లమల ప్రాంతంలోని మల్లెలతీర్థానికి రూ.5.40 కోట్లు, అక్కమహాదేవి గుహలకు 4.70 కోట్లు, ఈగలపెంటలో మృగవాణి కాటేజీల నిర్మాణానికి రూ.12 కోట్లు, మన్ననూర్‌లోని మృగవాణి గెస్ట్‌హౌస్‌కు రూ. 12 కోట్లు, ఉమామహేశ్వరం దేవస్థానం అభివృద్ధికి రూ. 12.60 కోట్లు, సోమశిలకు రూ. 15.37 కోట్లు విడుదల చేసింది. తెలంగాణ టూరిజం శాఖ అధ్వర్యంలో పనులు కూడా చేపట్టారు. దీంతో పాటు కదళీవనానికి రూ. 4.05 కోట్లు కేటాయించినప్పటికీ, అప్పట్లో అటవీశాఖ అభ్యంతరం తెలపడంతో పనులు చేపట్టలేదు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం కూడా రూ. 25 కోట్లు కేటాయించింది.

ఎకో టూరిజంతో అటవీ సంరక్షణ

నల్లమల అటవీ ప్రాంతంలోని దైవక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలకు గతంలో పర్యాటకులు అనుమతి లేకుండా వెళ్లేవారు. అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలను పారేయడంతో పాటు, జంతువులకు హాని కలిగించేవారు. చెట్లను నరికే వారు. తాజాగా అటవీశాఖ ప్రారంభించిన ఎకో టూరిజంతో స్థానిక యువతకు ఉపాధి లభించడంతో పాటు, అడవికి రక్షణ కలుగుతుంది. అనుమతి లేకుండా అడవిలో తిరిగేవారి సమాచారం కూడా తెలుస్తుంది. దీంతో జంతువుల వేట, చెట్ల నరికివేతకు అడ్డుకట్ట పడుతుంది. తద్వారా అడవి అభివృద్ధి చెందుతుంది.

– రోహిత్ గోపిడి, డీఎఫ్‌వో, నాగర్‌కర్నూల్



దోమలపెంటలోని వన విహంగ గెస్ట్‌హౌస్, అడవిలో కనువిందు చేసే జింకలు (ఫైల్), సఫారీ వాహనాలు

నేరాల కట్టడికి సమగ్ర చర్యలు

» రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలను నివారించాలి » సమీక్ష సమావేశంలో డీజీపీ జితేందర్

మహబూబ్‌నగర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : నేరాల కట్టడికి సమగ్ర చర్యలు తీసుకోవాలని డీజీపీ జితేందర్ ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో శుక్రవారం మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. నేరాల నివారణ, శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజాసేవల పరంగా పోలీసుల విధులను మరింత మెరుగుపరచడం తదితర అంశాలపై చర్చించారు. ప్రజలతో సంబంధాలను మెరుగు పరుచుకోవాలని సూచించారు. నేరాల పరిశోధనను సత్వరమే పూర్తి చేయాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటే మరింత మెరుగైన సేవలు అందించవచ్చని తెలిపారు. పోలీసుశాఖను మరింత పారదర్శకంగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కఠిన పరిస్థితుల్లోనూ పట్టుదలతో పనిచేయాలని సూచించారు. ముఖ్యమైన కేసుల వివరాలు, వాటి పురోగతి, నేరాల నివారణకు చేపట్టిన చర్యలు, శాంతి భద్రతల పరిరక్షణలో ఎదురవుతున్న సవాళ్లు తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించారు. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో నేరాల పరిస్థితి, స్థితిగతులు, పరిష్కారానికి చేపట్టిన చర్యలు, ప్రజలకు అందిస్తున్న సేవలపై మహబూబ్‌నగర్, నారాయణపేట ఎస్పీలు జానకి, యోగేష్‌గౌతమ్‌లు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. రెండు జిల్లాల్లో ప్రత్యేక సవాళ్లు, పరిష్కార మార్గాలు, పోలీసు బలగాలు ప్రదర్శించిన తీరు, వారి ప్రతిభలను ప్రస్తావించారు.

పోలీసు అధికారులకు ప్రశంసాపత్రాలు

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులకు డీజీపీ జితేందర్ ప్రశంసాపత్రాలను అందించారు. మహ బూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి రాంరెడ్డి, బాలచంద్రుడు, రాధాకృష్ణ, రఘు, అబ్దుల్ గఫార్, మల్లిఖార్జున్, నారాయణపేట జిల్లాకు చెందిన అందె వెంకటేశ్వర్లు, రవీందర్‌నాథ్, నాగరాజులు ప్రశంసాపత్రాలను అందుకున్నారు. కార్యక్రమంలో మల్టీ జోన్-2 ఐజీ సత్యనారాయణ, డీఐటీ ఎల్ఎస్ చౌహన్, అదనపు ఎస్పీ రాములు, ఏఆర్ అదనపు ఎస్పీ సురేశ్‌కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్బీ డీఎస్పీ రమణారెడ్డి, వర్టికల్ డీఎస్పీ సుదర్శన్, డీటీసీ డీఎస్పీ గిరిబాబు, సైబర్ క్రైమ్ డీఎస్పీ సుదర్శన్‌రెడ్డి, సీఐలు, ఆర్‌ఐలు, నారాయణపేట అదనపు ఎస్పీ రియాజ్ హుల్‌హక్, డీఎస్పీ లింగయ్య, సీఐలు పాల్గొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

మహమ్మదాబాద్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లిన వృద్ధుడు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలోని ధర్మాపూర్ గ్రామంలో శుక్రవారం ఈ సంఘటన జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కావలి నర్సింహులు (74) అనే వృద్ధుడు కాలకృత్యాలు తీర్చుకునేందుకు చెరువు వద్దకు వెళ్లాడు. ఎంతకీ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చెరువు వద్దకు వెళ్లి వెతికారు. నీటిలో వృద్ధుడి చేతికర్ర కనిపించడంతో నీటిలో గాలించగా మృతదేహం లభించింది.

ఆటో బోల్తాపడి ఒకరి మృతి

» ఎనిమిది మందికి తీవ్ర గాయాలు

మక్తల్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : ఆటో బోల్తా పడి ఒకరు మృతి చెందారు. మరో ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. నారాయణపేట జిల్లా, మక్తల్ మండల పరిధిలోని మాద్వార్ స్టేజీ సమీపంలో ఈ సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. లింగంపల్లి గ్రామానికి చెందిన మహిమూద్ ప్రతీ రోజు తన ఆటోలో కూలీలను తరలిస్తుంటాడు. గురువారం ఆయనకు వివాహం కాగా, శుక్రవారం విందు ఉండటంతో ఫిరోజ్ ఖాన్ అనే వ్యక్తిని పంపించాడు. అతడు మక్తల్ నుంచి 18 మంది కూలీలను ఆటోలో తీసుకెళ్తుండగా, మాద్వార్ స్టేజీ వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాదంలో గాయపడిన కూలీలతో అదే దారిలో వెళ్తున్న వారు మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన మహాదేవమ్మ, శారద, సంధ్య, నర్సమ్మ, మణెమ్మలను మహబూబ్‌నగర్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శారద(30) మృతి చెందింది. సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ భాగ్యలక్ష్మీరెడ్డి తెలిపారు.

విద్యారంగ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

» వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

ఖిల్లాఘణపురం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : విద్యారంగ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు. జిల్లాలోని ఖిల్లాఘణపురం మండలంలో రూ. 78 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. మండలంలోని సోలిపూర్ గ్రామంలో పాఠశాల ప్రహరీ, సీసీ రోడ్డు, షాపూర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ముందరితండాలో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణాలకు శంకుస్థాపన చేసి, శిలాఫలకాలను ఆవిష్కరించారు. వెనికితండాలో అంగన్‌వాడీ భవనం, మల్కిమియాన్‌పల్లిలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు భూమి పూజ చేసి, శిలాఫలకాలను ఆవిష్కరించారు. మల్కాపూర్ సమీపంలోని డీ-8 కాలువలో ప్రవహిస్తున్న కృష్ణా జలానికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో రైతు భరోసా పథకం సర్వే తీరును పరిశీలించారు. మండల కేంద్రంలో గ్రామాల వారీగా కాంగ్రెస్ కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 26న ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గానికి క్రీడా పాఠశాలను మంజూరు కానున్నదన్నారు. సోలిపురం వెల్టూరు, జంగమాయపల్లి గ్రామాలను మండల కేంద్రాలుగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మామిడిమాడ శివారులోని 473 ఎకరాల రాజవారి భూముల్లో, 360 ఎకరాల్లో సాగు చేస్తున్న గిరిజన రైతులకు పట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మురళీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ వెంకటయ్య, జడ్పీటీసీ మాజీ సభ్యుడు తీనేటి రవీందర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ వెంకటేశ్వరరావు, నాయకులు సాయిచరణ్‌రెడ్డి, రమేశ్, శ్యాం సుందర్ రెడ్డి, కృష్ణయ్య యాదవ్, రాములు యాదవ్, క్యామ రాజు, ప్రకాష్, విజయలక్ష్మి పాల్గొన్నారు.



షాపూర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

పేదలకు అందుబాటులో ఫీజులు ఉండాలి

» ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి » మహబూబ్‌నగర్‌లో అభయప్రద ఆసుపత్రి ప్రారంభం

మహబూబ్‌నగర్ (వైద్యవిభాగం) జనవరి 17 : ప్రైవేటు ఆసుపత్రుల్లో ఫీజులు పేదవాళ్లకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన అభయప్రద ప్రైవేటు ఆసుపత్రిని శుక్రవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు అందుబాటులోకి రావడం వల్ల హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా, అన్ని వ్యాధులకు ఇక్కడే వైద్యం అందుతోందన్నారు. ఆరోగ్యశ్రీ సేవలను కూడా అందుబాటులోకి తేవడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మునిసిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రామ్మోహన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణవర్ధన్‌రెడ్డి, ఆసుపత్రి ఎండీ విజయనారాయణ, కౌన్సిలర్ రమాదేవి పాల్గొన్నారు.



ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డితో ఎండీ విజయనారాయణ, ప్రశాంతి దంపతులు, నాయకులు



ఇంటర్వ్యూ..

పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు

- వెటర్నరీ డాక్టర్ అనూష



కోడేరు, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలో గొర్రెలు, బర్రెలు, ఆవులు తదితర జంతువులకు సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా ఇంజక్షన్లు మం దులు ఇస్తున్నామని వెటర్నరి డాక్టర్ అనూష ఆంధ్రజ్యోతితో తెలిపారు.

మండలంలో మొత్తం ఎన్ని వెటర్నరీ ఆసుపత్రులు ఉన్నాయి. ?

మండలంలో ఎత్తంలో ప్రైమరి వెటర్నరీ సెంటర్, నర్సాయిపల్లి, నాగులపల్లి, తుర్కదిన్నె, రాజాపూర్ గ్రామాలలో వెటర్నరీ సెంటర్లు ఉన్నాయి. నాగులపల్లి ఆఫీస్ సబార్డినేట్ పోస్టు ఒకటి మాత్రమే ఖాళీ ఉందని, మిగతా సెంటర్లలో ఉన్నారు. కోడేరు, ఎత్తం సెంటర్లలో డాక్టర్లు ఉన్నారు.

మండలంలో గొర్రెలు, గేదెలు, ఆవులు ఎన్ని ఉన్నాయి.?

మండలంలో సుమారు గేదెలు పదివేల పైన, గొర్రెలు 15వేలు, ఆవులు 8వేలు ఉన్నాయి.

పశువులు, గేదెలు తదితర జంతువులకు పునరుత్పత్తి కల్పించడానికి వసతులు ఉన్నాయా.?

గర్భధారణకు కావాల్సిన ఇంజక్షన్లు సబ్ సెంటర్, ప్రైమరి సెంటర్‌లలో అందుబాటులో ఉన్నాయి. అవసరమున్న వెంటనే పై అధికారులకు తెలియజేసి తెప్పిస్తున్నారు.

మండలంలో వెటర్నరీ ఆసుపత్రులకు సొంత భవనాలు ఉన్నాయా?

మండలంలో వెటర్నరీ ఆసుపత్రికి భవనం లేక గ్రామ పంచాయతీ పాత భవనంలో నడిపిస్తున్నాం. మిగతా సబ్ సెంటర్‌లో ప్రభుత్వ భవనాలు ఉన్నాయి. మండల కేంద్రంలోని ఆసుపత్రికి భవనం లేదు.

న్యూస్ బాక్స్

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

- రైతు జేఏసీ నాయకుడు రామచంద్రారెడ్డి

కల్వకుర్తి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : రైతులందరికీ తక్షణమే రుణమాఫీ అమలు పర్చాలని రుణమాఫీ సాధన పోరాట రైతు జేఏసీ నాయకుడు బండెల రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. రుణమాఫీ సాధన పోరాట రైతు జేఏసీ ఆధ్వర్యంలో కల్వకుర్తి రెవెన్యూ డివిజన్‌లోని పలువురు రైతులు ర్యాలీగా వెళ్లి ఆర్డీవో ఎస్.శ్రీనుకు వినతి పత్రం అందించారు. ప్రభుత్వం స్పందించి రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నాయకులు, పలువురు రైతులు ఉన్నారు.

నేడు హజ్ శిక్షణా శిబిరం

కందనూలు, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని రూబీ గార్డెన్‌లో ఈ నెల 18న హజ్‌యాత్రపై శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు హజ్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు షేక్ ఫరీద్ అహ్మద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని హజ్ యాత్రీకులు ఈ శిక్షణా శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలోని హజ్ యాత్రికులు ఈ శిక్షణ శిబిరానికి సకాలంలో హాజరు కావాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

కందనూలు, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తాలో గల సబ్ స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు నాగర్‌కర్నూల్ ఏడీఈ (ఆపరేషన్స్) శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 8:30 నుంచి 10:30గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. 220/132/11కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని 33/11కేవీ సబ్ స్టేషన్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు. నాగర్‌కర్నూల్ మండలంలోని గ్రామాలతో పాటు పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా తెలకపల్లి, తాడూరు, బిజినేపల్లి మండలాల పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

జవహర్ నవోదయ తనిఖీ

బిజినేపల్లి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వట్టెం గ్రామంలో గల జవహర్ నవోదయ విద్యాలయాన్ని శుక్రవారం డీఈవో రమేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని విద్యార్థులకు విద్యాబోధన ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూం, రికార్డుల కార్యాల యాన్ని, డైనింగ్, కిచెన్, లైబ్రరీ, తరగతి గదులను పరిశీలించారు. అనంతరం విద్యాలయంలో ఖాళీల వివరాలను ప్రిన్సిపాల్ భాస్కర్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. శనివారం నిర్వహించనున్న 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకొని, ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు.

వ్యవసాయ కూలీల ఆకలి కేక యాత్ర

తాడూరు, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : తాడూరులోబహుజన ముక్తి పార్టీ (బీఎంపీ) ఆధ్వర్యంలో వ్యవసాయ కూలీల ఆకలి కేక యాత్రకు సంబంధించి వాల్ పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. బీఎంపీ పార్లమెంట్ ఇన్‌చార్జి గడ్డం విజయ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఆత్మీయభరోసా ద్వారా ఇస్తున్న రూ.12 వేలను ఉపాధి పనితో షరతులు పెట్టకుండా భూమి లేని వ్యవసాయ కూలీలందరికీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు గడ్డం మశన్న, అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు కుందేటి మహేష్, గడ్డం జగన్, మీసాల వెంకటయ్య ఎర్రోళ్ల బాలయ్య, కుర్మయ్య పాల్గొన్నారు.

'సింగోటం'లో పూజలు చేసిన నాయకులు





సింగోటం లక్ష్మీనరసింహ స్వామి రథోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి; బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లెని సుధాకర్‌రావు

- అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు

కొల్లాపూర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సింగోటం లక్ష్మీనరసింహ స్వామి రథోత్సవంలో స్వామికి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లెని సుధాకర్‌రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పగిడాల శ్రీనివాస్‌రెడ్డి పూజలు చేశారు. వీరికి ఆలయ అర్చకులు సంపత్ కుమార్ శర్మ శాలువా పూలమాలతో సన్మానం చేశారు. వీరు కార్యకర్తలతో కలిసి రథోత్సవంలో పాల్గొన్నారు. లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవంలో వేలాది మంది భక్తులు హాజరయ్యారు. బ్రహ్మోత్సవాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్పీ రఘునాథ్ వైభవ్ గైక్వాడ్ నేతృత్వంలో సీఐలు, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

జాతర ఏర్పాట్లపై మంత్రి పరిశీలన

మండలంలోని సింగోటం జాతరలో భక్తులకు అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లను అన్ని శాఖల అధికారులు ఎల్లవేళలా పర్యవేక్షించాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టర్‌తో కలిసి మంత్రి జాతరలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. వారు జాతరలో పలువురు భక్తులతో స్వయంగా మాట్లాడి వసతులు, సేవలపై అడిగి తెలుసుకున్నారు. స్నానఘట్టాలు, క్యూలైన్లు, తాగునీరు జాతర పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని మంత్రి హెచ్చరించారు. వారి వెంట జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్‌రావు, కొల్లాపూర్ ఆర్డీవో, విద్యుత్ శాఖ అధికారులు, తహసీల్దార్, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు, గ్రామ మాజీ సర్పంచ్ వెంకటస్వామి ఉన్నారు.



సింగోటం లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భక్తులతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి, చిత్రంలో కలెక్టర్ సంతోష్

ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యం

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో పెంట్లవెల్లి, మల్లేశ్వరం, జటప్రోలు, గోప్లాపూర్, కొండూరు గ్రామాలకు చెందిన 34 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను కలెక్టర్ బదావత్ సంతోష్‌తో కలిసి ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పంపిణీ చేశారు. ఈనెల 26 నుంచి పలు సంక్షేమ పథకాలు అమలు అవుతాయన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో బన్సీలాల్, తహసీల్దార్ జయంతి, ఎంపీడీవో దేవేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరసింహయా దవ్, కాంగ్రెస్ నాయకులు రామన్‌గౌడ్, గోపాల్, కోట్ల సురేందర్, కబీరు, గోపీనాయక్, భీంరెడ్డి, గోవింద్‌గౌడ్, నాగరాజు, హరిప్రసాద్ పాల్గొన్నారు.

డీటీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి17 (ఆంధ్రజ్యోతి) : ధర్మ టీచర్స్ యూనిటీ(డీటీయూ) నూతన క్యాలెండర్‌ను జిల్లా విద్యాధికారి రమేష్‌కుమార్ ఆవిష్కరించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. డీఈవో మాట్లాడుతూ విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలని కోరారు. నోడల్ అధికారి కురుమయ్య, ఏఎంవో షఫీద్దీన్, సెక్టోరియల్ అధికారి వెంకటయ్య, డీటీయూ జిల్లా అధ్యక్షుడు నిరంజన్, ప్రధాన కార్యదర్శి అంజనేయులు, నాయకులు జానయ్య, అర్జున్, సైదులు, తిరుపతయ్య ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో గంధం ఊరేగింపు



అచ్చంపేటలో గంధం ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి అనురాధ

అచ్చంపేటటౌన్/ మన్ననూరు, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): అచ్చంపేట పట్టణంలో గంధోత్సవం ఊరేగింపు శుక్రవారం రాత్రి కనుల పండువగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలోని పాతబజారు మనుపటేల్ ఇంటినుంచి బయలుదేరిన గంధం ఊరేగింపుగా రంగాపూర్ గ్రామంలో శనివారం నిర్వహించే ఉత్సవాలకు తరలివెళ్లింది. ● మన్ననూరులో నిరంజన్‌షావలీ నుంచి మసీదు కమిటీ ఆధ్వర్యంలో గంధోత్సవం నిర్వహించారు. ●మండల కేంద్రమైన అమ్రాబాద్ మసీదు కమిటీ అధ్యక్షుడు దస్తగిర్, గంధం కమిటీ అధ్యక్షుడు అబ్బాస్ ఆధ్వర్యంలో గంధోత్సవ వేడుకలు నిర్వహించారు. అన్ని చోట్ల గంధోత్సవం లో ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ అనురాధ, మతపెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, నాయకులు మల్లేష్, కపిలవాయి శేఖర్, మన్ననరులో మాజీ సర్పంచి శ్రీరాం నాయక్, మాజీ కోఆప్షన్ సభ్యుడు రహీం, ఎంపీటీసీ మాజీ సభ్యుడు దాసరి శ్రీనివాసులు, బాలమ్మ, మసీదు కమిటీ అధ్యక్షుడు నసీరొద్దీన్, గంధం కమిటీ సభ్యులు మేరాజ్, సాజన్, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



కొల్లాపూర్‌లో ఖాదర్‌బాషా దర్గా గంధోత్సవం ఊరేగింపు

ఖాదర్ బాషా దర్గా గంధోత్సవం

కొల్లాపూర్ : ఖాదర్‌బాషా దర్గా గంధోత్సవం శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. పట్టణంలో జామ మసీద్‌లో ముస్లిం మత పెద్దలు హఫీజ్ ఆరిఫ్ సుతారి హఫీజ్ ఆయుబ్‌ఖాన్, హఫీజ్ హషమ్ సుతారి జామీ మసీద్ కమిటీ అధ్యక్షుడు ఖాజా ముస్లిం మత పెద్దలు, యువకులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం గంధోత్సవం మసీదు నుంచి బయలుదేరింది. ఖాదర్ బాషా దర్గాను విద్యుత్ దీపాలు, పూలతో అలంకరించారు. నేడు రాత్రి దర్గా వద్ద ఉర్సు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ● మంత్రి జూపల్లి కృష్ణారావు దర్గాను సందర్శించారు. గంధోత్సవంలో పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్యే కశిరెడ్డి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి

కల్వకుర్తి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని పలు వార్డుల్లో రూ.4 కోట్ల 80లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వి విధ కుల సంఘాల కమ్యూనిటీ హాళ్లకు శంకుస్థాపన చేశారు. కల్వకుర్తి పట్టణంలోని అన్ని వార్డులను దశల వారీగా అభివృద్ధి పరుస్తామని తెలిపారు. కల్వ కుర్తి మునిసిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పరమపద వాహనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం కల్వకుర్తి మండలం తాండ్రా గ్రామంలో ఈదమ్మమాందాతను ఎమ్మెల్యే దర్శించుకున్నారు. కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు ఠాకూర్ బాలాజీసింగ్, మునిసిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ చైర్మన్ షాహెద్, మాజీ మునిసిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మునిసిపల్ కమిషనర్ మహ్మద్ షేక్, పలువురు కౌన్సిలర్లు, నాయకులు ఉన్నారు.

సింగవట్నం శ్రీవారి సముద్రంలో స్పీడ్ బోట్ల ప్రారంభం

కొల్లాపూర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని సింగోటం గ్రామంలో శ్రీవారి సముద్రంలో మంత్రి జూపల్లి ఆదేశాల మేరకు స్పీడ్ బోట్లను శుక్రవారం అధికారికంగా జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ ప్రారంభించారు. సింగోటం శ్రీలక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం వచ్చిన రథోత్సవం కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే భక్తుల కోసం శ్రీవారి సముద్రంలో నేడు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు స్పీడ్ బోట్ వసతి కల్పించినట్లు నాగర్‌కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ తెలిపారు. సింగోటం మాజీ సర్పంచ్‌లు ఇమ్మిడిశెట్టి వెంకటస్వామి, వెంకటస్వామి, కొల్లాపూర్ మునిసిపల్ కౌన్సిలర్లు నరసింహారావు, సింగిల్‌విండో డైరెక్టర్ పసుపుల నరసింహ, కాంగ్రెస్ నాయకులు ఇక్బాల్, మహేష్, వెంకటేష్, పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు

పెంట్లవెల్లి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాలలో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. యంగంపల్లి తండాలో 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. జటప్రోలు గ్రామంలో ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న 15 లీటర్ల సారాను, మొబైల్ ఫోన్‌తోపాటు ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ బి.నాగిరెడ్డి తెలిపారు. సారా నిర్మూళన కోసం ఈ నెల 16వ తేదీ నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ బాలకృష్ణారెడ్డి, గద్వాల జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ సైదిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

క్షయవ్యాధి నిర్మూలన అందరి బాధ్యత

మన్ననూర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : క్షయవ్యాధి రహిత భారత దేశ నిర్మాణానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని పీఎం జన్‌మన్ సంచార వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ భావన అన్నారు. అమ్రాబాద్ మండలం మన్ననూరు పీహెచ్‌సీ పరిధిలో టీబీ ముక్తభారత్ అభియాన్‌లో భాగంగా 44 మంది రోగులకు నిక్షయ్ శివిర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. 100 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని టీబీ వ్యాప్తికి గల గ్రామాల్లో ఈ పరీక్షలు నిర్వహిస్తామని, టీబీ నిర్ధారణ జరిగిన రోగులకు ప్రత్యేక మందులు ఇచ్చి వ్యాధి నిర్మూలనకు చర్యలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో మన్ననూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సుధాకర్, క్షయవ్యాధి పర్యవేక్షకుడు ఆరీఫ్‌ఖాన్, ఆరోగ్య పర్యవేక్షకురాలు మారతమ్మ, ఆరోగ్య సహాయకుడు జగన్, పీఎం జన్‌మన్ వైద్య బృందం పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న నాయకులు

కల్వకుర్తి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని తర్నికల్ సమీపంలో రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు శుక్రవారం తోటపల్లి మాజీ సర్పంచ్ పసుల రాజేశ్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయ కులు మబ్బు సాయన్న మాదిగ, వీరస్వామి మాదిగ, జంగయ్య మాదిగలు ఆర్థిక సహాయం అందజేశారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నాగరాజు, మహేష్, నాగమ్మ కుటుంబాలతో పాటు తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న శ్రీపతి కుటుంబ సభ్యులకు రూ.లక్ష 50వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఎమ్మెల్యే సహకారంతో సీఎంఆర్ఎఫ్ నుంచి ఆర్థిక సహాయం మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని మంత్రులు, ఎమ్మెల్యే తెలిపారని వారు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా రోడ్డు ప్రమాదంపై బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

యాదవ సంఘం ఆధ్వర్యంలో రైతుకు సత్కారం

అమ్రాబాద్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని ఎల్లంపల్లి గ్రామానికి చెందిన కడారి బాలయ్య అనే రైతు ఎద్దుల జత ఇటీవల రెండు చోట్ల నిర్వహించిన బండ లాగుడు పోటీలలో ప్రతిభ కనబరిచి నగదు బహుమతిని సాధించడంతో శుక్రవారం యాదవ్ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆ రైతును ఘనంగా సత్కరించారు. ఇటీవల వివిధ ప్రాంతాలలో సదరు రైతు ఎద్దులు ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నాయి. యాదవ సంఘం మండల కమిటీ అధ్యక్షుడు దుడ్డు శ్రీనివాస్ యాదవ్, జిల్లా యూత్ కార్యదర్శి మల్లేష్, వెంకటయ్య పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణల దిశగా విద్యాబోధన సాగాలి

- ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డి



జాతీయ స్థాయి వర్క్‌షాప్ బ్రోచర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డి

బిజినేపల్లి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు నూతన ఆవిష్కరణలు సాధించే దిశగా వారికి విద్యా బోధన సాగాలని ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాలెంలోని ప్రభుత్వ ఎస్వీ ఆర్ట్స్ అండ్ సైన్స్ అటానమస్ డిగ్రీ కళాశాలలో ఈనెల 25న నిర్వహించనున్న జాతీయ స్థాయి వర్క్‌షాప్ బ్రోచర్‌ను శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాములు, లైబ్రేరియన్ డాక్టర్ వర్కాల శ్రీనివాసులుతో కలిసి ఎమ్మెల్సీ ఆవిష్కరించి మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ రాములు మాట్లాడుతూ ఈవర్క్ షాప్‌కు హాజరయ్యే వారు ఈనెల 24 వరకు రూ.100లతో ఫ్యాకల్టి, రూ.50లతో విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పద్మజ, అధ్యాపకులు నాగరాజు, సుష్మ, శివ, రాధాకుమారి, స్వప్న, నాగలింగం, వెంకటేష్, రవికుమార్, మహేశ్వర్, మనోజ్, ప్రకాశ్ బాబు, ప్రవళిక ఉన్నారు.

ఇందిరా మహిళాశక్తి భవనం కోసం స్థలం పరిశీలన

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి17 (ఆంధ్రజ్యోతి) : ఇందిరా మహిళాశక్తి భవనం నిర్మాణం కోసం శుక్రవారం ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డితో కలిసి కలెక్టర్ బదావత్ సంతోష్ స్థలం పరిశీలించారు. పట్టణంలోని పాతవ్యవసాయ మార్కెట్ యార్డులోని సర్వే నెంబరు 368 భూమిలో స్థలాన్ని ప్రాథమిక స్థాయిలో పరిశీలించారు. ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ ఈభవనాన్ని అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించేందుకు కావాల్సిన అనుమతుల ప్రక్రియను అధికారులు వేగవంతం చేయాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ మహిళాశక్తి భవనంలో మహిళలకు ఉపాధి అవకాశాలు, శిక్షణ, సామాజిక పరమైన ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ నరేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణం కలుషితం కాకుండా మైనింగ్ చేపట్టాలి



గోదల్‌లో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అమరేందర్

- అదనపు కలెక్టర్ అమరేందర్

బల్మూరు, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : పర్యావరణ కాలుష్యం లేకుండా పనులు చేపట్టేందుకు కృషి జరగాలని అదనపు కలెక్టర్ అమరేందర్ అన్నారు. శుక్రవారం ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా మండల పరిధిలోని గోదల్ గ్రామ సమీపంలో మైనింగ్ ఏర్పాటు చేసే స్థలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్‌తో పాటు మైనింగ్ అధికారులు ప్రజాభిప్రాయాన్ని సేకరణ చేశారు. గోదల్ గ్రామస్థులు వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గ్రామానికి ఎలాంటి హాని లేదని, గ్రామానికి దాదాపు మూడు కిలో మీటర్ల దూరంలో మైనింగ్ చేపడుతారని వారు తెలిపారు. శ్రీమతి రవళి పొలంలో ఒక హెక్టార్ భూమిలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారి ఆదేశాల మేరకు క్వారీ చేపడతా రని, దాని ద్వారా గ్రామానికి వచ్చే నిధులతో సీసీ రోడ్లు, ఇతర రోడ్లకు గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని వక్తలు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో రాఘవులు, మైనింగ్ ఈఈ అధికారి సురేష్‌తోపాటు గ్రామస్థులు, పర్యాటక శాఖ నిపుణులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ప్రశాంత్



టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియామక పత్రాన్ని అందుకుంటున్న భోగరాజు ప్రశాంత్

కల్వకుర్తి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా కల్వకుర్తికి చెందిన న్యాయవాది భోగరాజు ప్రశాంత్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ అశోక్‌గౌడ్ నుంచి నియామక పత్రాన్ని ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన లీగల్ సెల్ చైర్మన్ అశోక్‌గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

గర్భిణులలో ప్రమాదకర స్థితిని తొలి దశలోనే గుర్తించాలి

కందనూలు, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : గర్భవతులలో అధిక ప్రమాదకర పరిస్థితి ఉంటే తొలిదశలోనే గుర్తించాలని ఆర్మాన్ సంస్థ శిక్షకులు డాక్టర్ స్రవంతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్మాన్ స్వచ్ఛంద సంస్థ, వైద్య, ఆరోగ్యశాఖ సంయుక్తంగా మాతా శిశు మరణాలు తగ్గించాలనే ప్రధాన లక్ష్యంతో జిల్లాలోని ఏఎన్ఎమ్‌లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రమాద గర్భవతులను నమోదు చేసుకున్న వెంటనే ఏవిధంగా గుర్తించాలి, లక్షణాలు, తీసుకునే తక్షణ చర్యలు, ప్రాథమిక చికిత్స ప్రొటోకాల్స్, ఫాలోప్ గురించి తెలియజేశారు. శిక్షకులు డాక్టర్ సంతోష్ మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలకు, ఏఎన్ఎమ్‌లకు ఈ విషయాలపై అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటదాస్, డాక్టర్ భీమా నాయక్, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ రవికుమార్, పీహెచ్ఎన్ మంగమ్మ, ఏఎన్ఎమ్‌లు పాల్గొన్నారు.

తపాలా బీమాతో కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటు

- వనపర్తి డివిజన్ తపాలా పర్యవేక్షకుడు భూమన్న

పెద్దకొత్తపల్లి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : తపాలా శాఖ ద్వారా అందిస్తున్న జీవిత బీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రతీ ఒక్కరు తపాలా బీమా తీసుకోవాలని వనపర్తి డివిజన్ తపాలా పర్యవేక్షకుడు భూమన్న అన్నారు. శుక్రవారం మండలంలోని చంద్రకల్, జొన్నలబొగుడ తపాలా కార్యాలయాల్లో తపాలా జీవిత బీమా మేళాకు ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాలాశాఖ ద్వారాజీవిత బీమా, ప్రమాద బీమా అందిస్తున్నామన్నారు. కేవలం రూ. 599 చెల్లించి పది లక్షలు ప్రమాద బీమా పాలసీ పొందవచ్చన్నారు. 22న అన్ని గ్రామాల తపాలా కార్యాలయాలో ప్రజలు సంప్రదించి తక్కువ ప్రీమియంతో ఎక్కువ లాభం పొందే తపాలా బీమా పథకాలను పొందాలని సూచించారు. కార్యక్రమంలో తపాలా జిల్లా అధికారి సృజన్‌నాయక్, సిబ్బంది మల్లేష్, గోపాల్ రావు, వనజ, సమత, షమీమ్, శశి పాల్గొన్నారు.

జ్యోతిబసు ఆశయ సాధనకు పాటుపడాలి

- వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన సీపీఎం నాయకులు



జ్యోతిబసు చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న సీపీఎం నాయకులు

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత జ్యోతిబసు 15వ వర్ధంతిని సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన జ్యోతిబసు చిత్ర పటానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దేశ ప్రధానిగా అవకాశం వచ్చినా పార్టీ విధానాలకు కట్టుబడి ఆ పదవిని వదులుకున్న మహోన్నత వ్యక్తి జ్యోతిబసు అని కొనియాడారు. ముఖ్యమంత్రిగా 23ఏళ్ల పాటు రికార్డు స్థాయిలో పనిచేసిన వ్యక్తి జ్యోతిబసు అని పేర్కొ న్నారు. జ్యోతిబసు ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపుని చ్చా రు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్.శ్రీనివాస్, నాయ కులు రామయ్య, అశోక్, అంతటి కాశన్న, నరసింహ, మంతటి శ్రీను, వెంకటయ్య, శివుడు పాల్గొన్నారు.

● పెంట్లవెల్లి : పేద ప్రజల కోసం జ్యోతిబసు ఎంతో కృషి చేశారని సీపీఎం జిల్లా నాయకుడు ఈశ్వర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రంథాలయం దగ్గర జ్యోతిబస్సు 15వ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు తిమ్మస్వామి, గోవిందమ్మ, కుర్మయ్య, రాజు, సుంకన్న, మహబూబ్‌పాషా, చిట్టెమ్మ తదితరులు ఉన్నారు.